
హైదరాబాదు బ్రాంచికి మేనేజరుగా కొత్తగా ఛార్జి తీసుకున్న కోమలరావుకి చెడ్డ చికాకుగా ఉంది. రిలీవ్ అయి వెళ్ళిపోతున్న మేనేజరు సోమేశ్వర్రావ్ ఛార్జి హేండోవరు చేస్తూ అక్కడ ఉన్న స్టాఫ్‌ని పరిచయం చేసి, ఆఫీసంతా చూపించి అప్పచెప్పి వెళ్లాడు. ఆ



# నైటలిస్టు

— అనంతం

**వాతావరణం కోమలరావుకి నచ్చలేదు. సోమేశ్వర్రావు చెప్పిన దానిని బట్టి అక్కడి స్టాఫ్ అంతా సిన్సియర్ అండ్ హార్డు వర్కింగ్. ఆఫీసు రికార్డ్సు చూస్తే కూడా అదే నిజమనిపించింది. పెండింగ్ వర్క్సు ఎక్కువ లేవు. ఆఫీసు వర్కు మేనేజ్ చెయ్యటం కష్టం కాదు. కష్టమల్లా ఆఫీసు బిల్డింగ్‌ని, స్టాఫ్‌ని సరిచెయ్యటమే.**

మర్నాడు ఠంచన్‌గా 10 గంటలకి ఆఫీసులో అడుగు పెట్టిన కోమలరావుకి సూపరింటెండెంట్ ఎదురొచ్చాడు 'గుడ్ మార్నింగ్ సర్' అంటూ. పక్క మీదనుంచి లేచి నేరుగా వచ్చినట్టుంది మొహం. షేవ్ చెయ్యలేదు. స్నానం చేశాడో లేదో కూడా తెలియదు. "వెరీ బాడ్ మార్నింగ్ పొద్దున్నే ఇలాంటి పాచిమొహం చూడ్డం" అని మనసులో అనుకుని పైకి మాత్రం 'గుడ్‌మార్నింగ్' అంటూ ముందుకి అడుగేశాడు.

'నమస్కారం సార్' అన్నాడు హెడ్‌క్లర్క్. ప్రపంచపు భారం అంతా నెత్తికెత్తుకున్నట్టు వంగిపోయి, మాసిన పంచె, ఆంతాబూలపు మరక ఉన్న షర్టు ధరించి ఉన్నాడు. 'నమస్తే' అంటూ ముందుకు సాగాడు కోమలరావు.

"నమస్తే సార్" ఇద్దరు యుడిసీలు, ఇద్దరు ఎల్‌డిసీలు ఒక్కసారిగా అన్నారు. వాళ్ళ సీట్లలోంచి లేచి నుంచుని. బట్టలని ఉతికి ఆరేసినప్పుడు పడిన ముడతలని. సరి చెయ్యాలన్న ఆలోచన కూడా లేకుండా అలాగే ధరించిన యుడిసి, దువ్వెన వాడటం అవమానం అన్నట్టుగా ఉన్న ఎల్‌డిసీల వంక ఎక్కువ సేపు చూడకుండా ఉండటం కోసం గబగబా ముందుకి అడుగేశాడు కోమలరావ్ 'నమస్తే' అంటూ.

'గుడ్ మార్నింగ్ సార్!" అన్న టైపిస్ట్ వంక చూశాడు. లేచి నిలబడ్డాడు కాని చేతులు ఇంకా మిషన్‌మీదే ఉన్నాయి. పది గంటలకన్నా ముందే పని మొదలు పెట్టాడని కలిగిన సంతోషం, ఆ చేతులని వాటి ఓనరుని చూడగానే హరించిపోయింది. ఇంతింత బారు పెరిగిమకిలి చేరిన గోళ్ళు, పని మొదలుపెట్టి ఎన్ని నిమిషాలైందో కాని అప్పుడే చేతి వేళ్ళకి అంటూకుని ఉన్న కార్బన్ పేపరు రంగు, వక్కపొడితినీ, తినీ గారకట్టిన పళ్ళు- ఇదీ రూపం. 'వెరీగుడ్ మార్నింగ్' అంటూ ముందుకి వెళ్ళాడు.

తనని చూసి తన రూమ్ తలుపు తెరిచి పట్టుకున్న ప్యూన్‌ని చూశాడు. ఖాకీ యూనిఫారం ఉంది కాని కాళ్ళకి చెప్పులైనా లేవు. లోపలికి వెళ్ళబోతూ అనుమానం వచ్చి వెనక్కి తిరిగి అందరి కాళ్ళ వంకా చూశాడు. హవాయి చెప్పులే ఎక్కువ మందివి.

రూమ్‌లో తన కుర్చీలో కూర్చుని ఒక్క నిట్టూర్పు విడిచాడు కోమలరావు. హైదరాబాద్ అంటే తాను ఎంతో ఊహించుకున్నాడు? సిటీ కదా! అంతా టిప్‌టాప్‌గా ఉంటుంది. ఆఫీసు సినిమాల్లో సెట్టింగ్‌లాగా



భర్త: వచ్చే సెలవుల్లో బనారస్ వెళ్దామా! లేదూ నీకు చీరలు తెమ్మంటావా?
భార్య: బనారస్‌కే వెళ్దామండీ. అక్కడ చీరలకేమీ కొదవ ఉండదు!

— పార్వతి, రేణిగుంట

ఉంటంది. కార్పెట్లు, మంచి ఫర్నీచరు, ఇంటీరియర్ డెకొరేషన్స్- స్టాఫ్ అంతా ట్రిమ్‌గా ఉంటారు ఎడ్వర్‌టైజుమెంటుల్లోలాగా, అంతా తన అభిరుచికి అనుకూలంగా ఉంటుంది అని సరదాపడ్డాడు. మిగిలిన బ్రాంచీలే నయం. చిన్న చిన్న పట్టణాల్లో విడివిడి ఇళ్ళు. చుట్టూ మొక్కలు అయినా ఉండేవి. ఇక్కడ అంతా ఫ్లాట్ సిస్టం. అలాంటి వీలు లేదు. ఉన్నంతలో తమ పరిసరాలని అందంగా ఉంచుకోవాలన్న స్పృహకూడా ఉన్నట్టు లేదు వీళ్ళకి. శుభ్రంగా ఉంచారు. అదయినా నయమే! గోడలన్నీ ఖాళీ. ఇంక మనుమలు వాళ్ళ రూపాలు తలుచుకుంటే చాలు దుర్వాసన కొడుతున్నట్టుంటుంది. తమ హెడ్డాఫీసు మెయింటెనెన్సుకి ఎంత అడిగితే అంత ఇస్తుంది కదా! సోమేశ్వర్రావ్ క్లెయిమ్ చెయ్యలేదా?

అతను గుర్తుకి రాగానే ఈ స్థితికి కారణం కూడా బోధపడింది కోమలరావ్‌కి. అతడికి ఇలాంటి విషయాల మీద శ్రద్ధ ఉన్నట్టు లేదు. ఇంత పెద్ద కంపెనీ బ్రాంచి మేనేజర్ అయి ఉండి హోదాకి తగినట్టు డ్రెస్‌వేసుకోడు. పని మీద ఉన్న శ్రద్ధ మిగిలిన విషయాల మీద లేదు. మనిషి ఎంతో నిర్లిప్తుడుగా కనిపిస్తాడు. అందుకేనేమో ఇక్కడి ఆఫీసులో అందరికీ గుర్తింపు హెచ్.సి, యు.డి.సి, ఎల్.డి.సిలుగా మాత్రమే. కనీసం ఒకొళ్ళనొకరు పేరు పెట్టి కూడా పిలుచుకోరు. ఆఫీసులో అడుగుపెట్టగానే అందరూ తమ పేర్లనే మర్చిపోతారా అనిపిస్తుంది. వాతావరణంలో ఈస్థటిక్ సెన్స్ లేకపోవటమే కాదు. పెర్సనల్ టచ్ కూడా లేదు. నియమబద్ధంగా, యాంత్రికంగా పని చెయ్యటమే.



భర్త: నేను పక్కన లేకుండా ఉంటే స్వర్గమైనా అది నరకమే అన్నావు. నేను తోడుంటే నరకమైనా భరిస్తానన్నావు. పెళ్ళి చేసుకున్నాంగా ఇంకా దిగులెందుకోయ్!
భార్య: నా దౌర్భాగ్యానికి రెండోదే నిజమైందిగా అందుకే ...

— బి.లక్ష్మణ్, హైదరాబాద్.

ఆఫీసు ఇలా ఉండటానికి సోమేశ్వర్రావ్ వైఖరే కారణమా? అందరి స్వభావాలూ అంతేనా? ఆలోచిస్తూ ఉండిపోయాడు కోమలరావ్.

శ్రద్ధగా డ్రెస్ అవటం, ఉన్నంతలో పరిసరాలని అందంగా ఉంచే ప్రయత్నం చెయ్యటం కోమలరావుకి అలవాటు. వృత్తిరీత్యా అడ్మినిస్ట్రేటర్ అయినా ప్రవృత్తిరీత్యా సౌందర్యోపాసకుడు. ఎలాంటి రూపంలోనూ ఇంతో అంతో అందాన్ని చూడగలడు. అందరూ అందమైన వాళ్ళేకాని చాలామందికి తమ అందాన్ని గుర్తించటం తెలియదన్నది అతని సిద్ధాంతం.. మరి అటువంటి కోమలరావుకి ఆఫీసు వాతావరణం చికాకు కలిగించటం, అతను తన ఆలోచనలకి పదును పెట్టాల్సిరావటం సహజమే మరి.

** ** **

"మిస్ ఏంజెల్! మన ఆఫీసులో స్టెనోగా ఈరోజే చేరుతున్నారు" కోమలరావు పరిచయం చేశాడు.

ఎర్రని లిప్‌స్టిక్‌తో పగడాల్లాగా మెరిసిపోతున్న వంపు తిరిగిన పెదిమలని నాజూకుగా విప్పి 'హలో!' అని అందరి వంకా చూసింది.

"మన ఆఫీసు సూపరింటెండెంట్ విష్ణుమూర్తి గారు" కోమలరావు పరిచయం చెయ్యగానే కరచాలనం చెయ్యటానికి చెయ్యి ముందుకి చాచింది ఏంజెల్. విష్ణుమూర్తి గారికి ఏంజెల్ వంటి మీద నుంచి వచ్చే మైల్డ్‌పెర్ ఫ్యూమ్ వాసన తగిలేసరికి సిగ్గనిపించింది. ఎంతో బెదురుగా "అయామ్ గ్లాడ్ టు వెల్‌కం యు" అంటూ కరచాలనం చేశాడు. ఏంజెల్ ముందుకు సాగగానే పది రోజుల నుంచి సంస్కారం లేకుండా ఉన్న గడ్డం మీదికి పోయింది ఆయన చెయ్యి.

"వీరు శరభయ్యగారు. ఇక్కడ హెడ్‌క్లర్క్. పనిలో ఏదైనా అనుమానం ఉంటే వీరిని అడగవచ్చు" అంటూ పరిచయం చేస్తుంటే, ముట్టుకుంటే మాసిపోయేట్టున్న మనిషినీ, ఆమె తెల్లటి ఫ్రాకునీ చూసి చెయ్యి ముందుకు చాచటానికి కూడా వెనకాడాడు శరభయ్య. నమస్కారం చేస్తుంటే భార్యా విధేయుడు కాబోలుననిపించింది.

"ఈయన కేశవరావుగారు. ఇక్కడ యూడీసి" పరిచయం చేశాడు కోమలరావు. బట్టలని ఇస్త్రీ చెయ్యటం అనవసరమనీ, టైము, ఎనర్జీ, డబ్బు దండగ అనీ భావించే కేశవరావు- కదిలినప్పుడల్లా విసన కర్ర మడతల్లాగా విప్పుకుంటూ, మూసుకుంటూ లయబద్ధంగా కదులుతున్న ఏంజెల్ ఫ్రాకు మడతల్నీ నునుపునీ గమనిస్తూనే 'గ్లాడ్ టు మీట్ యూ' అంటూ కరచాలనం చేశాడు.

"ఈయన సురేష్‌కుమార్. వీరు కూడా యుడీసి" పరిచయం చేశాడు. కోమలరావు. బట్టలు శరీరాన్ని కప్పటానికి మాత్రమే అని నమ్మే సురేష్‌కుమార్- ఎదురుగా ఎవరి బట్టలుంటే అవి వదులైనా, బిగుతైనా సరే వేసుకొచ్చేస్తాడు. తన కోసంగా ఎప్పుడూ కుట్టించుకున్న

ట్టు తోచదు. అప్పటికే వంటి ఒంపుసొంపులని చక్కగా ప్రదర్శించేట్టు బిగువుగా, అందంగా అమరి ఉన్న ఏంజెల్ ఫ్రాకుని చూసి వదులుగా ఉన్న లాల్చీని దగ్గిరగా లాగి గుండునూది గుచ్చేశాడు. అది కనవడకుండా ఒక చెయ్యి గుండీలుంటే చోట పెట్టి రెండో చేత్తో షేక్‌హాండిచ్చాడు. "గ్లాడ్ టు హావ్ యు ఎమాంగ్ అజ్" అంటూ.

ఈయన కృష్ణప్రసాద్. ఇక్కడ యల్‌డిసీ" కోమలరావు ఏంజెల్‌ని వరిచయం చేస్తుంటే కుంచించుకుపోయాడు కృష్ణప్రసాద్. చక్కగా నీటుగా దువ్వి క్లిప్స్ పెట్టి ముందు అణిగినట్లుగా ఉండి, వెనక మెడమీద స్వేచ్ఛగా ఎగురుతున్న ఏంజెల్ జుట్టుని అసూయగా చూస్తూ. వారం రోజులుగా దువ్వేన మొహం చూడని తన క్రాపు నవరించుకుంటున్న వాడల్లా చెయ్యి తల మించి తీసి ఏంజెల్‌తో "గ్లాడ్ టు మీట్ యూ" అన్నాడు.

"ఈయన అశోక్. యల్‌డిసీ. మీకన్నా కొద్ది సీనియర్ అంతే" ఇంకా కాలేజీ స్టూడెంట్ లాగానే ఉంటాడు. అప్పటి తాజాతనం ఇంకా పోలేదు. కో ఎడ్యుకేషన్‌లో చదివాడేమో శుభ్రంగా కనవడే ప్రయత్నం ఈ వాతావరణం ప్రభావం వల్ల కొంత పోయినా పూర్తిగా నశించలేదు. ఎంతో స్టైలిష్‌గా ముందుకి వంగి "హౌడూయూడూ" అంటూ కరచాలనం చేశాడు.

"గోవిందం సీనియర్ టైపిస్ట్. వీరి వక్కనే మీ సీటు" కోమలరావు మాటలు పూర్తికాకుండానే ఏంజెల్ చేతిని తన రెండు చేతులతోనూ పట్టుకుని "చాలా ఆనందంగా ఉందండీ మీరు రావటం. ఇంక నాకు ఊపిరి పీల్చుకునే తీరిక ఉంటుంది" అంటూ అక్కడ కోమలరావు ఉన్నట్టు గుర్తు వచ్చినట్టుంది గభాల్న ఆవిడ చెయ్యి వదిలేశాడు. ఏంజెల్ చేతికి అంటిన మరకలని చూసి తన చేతులని వెనక్కి దాచుకున్నాడు బిక్కచచ్చిన



రంభ: నీవు నన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నావు. అవునా?
రాజు: .. అనుమానం లేకుండా ...
రంభ: నా కోసం ప్రాణాలైనా ఇస్తానంటావు ..
రాజు: ఇవ్వడానికి నేను సిద్ధమే కానీ ఆ తర్వాత నిన్ను ప్రేమించడానికి ఎవ్వరూ ఉండరు.
— సత్య, అనంతపురం

ట్టయి. అదేమీ గమనించనట్టుగా చిరునవ్వు నవ్వుతూ నిలబడిన ఆవిడ తెల్లని పలువరస ఎర్రని పెదవుల మధ్యనించి తళుక్కు మంటుంటే మరింతగా కుంగిపోయాడు తన గారపళ్లని తలుచుకుని.

జాయినింగ్ రిపోర్టు విష్ణుమూర్తిగారి కిచ్చి మీ పని మొదలుపెట్టండి" అని చెప్పి కోమలరావు తన రూమ్‌లోకి వెళ్ళిపోయాడు. ఎత్తుమడమల జోళ్ళు టకటకలాడించుకుంటూ తన సీటు దగ్గిరకి వెడుతున్న ఏంజెల్ కాళ్ళవంక అందరూ అప్రయత్నంగా చూశారు. అప్పుడే షాపునించి తెచ్చినట్లు పాలిష్‌తో తళతళలాడుతున్న అందమైన ఎత్తుమడమల జోడు, మోకాలి నుంచి పాదాలకి ఉన్న చెప్పుల వరకూ అందమైన కాళ్ళని ఆశ్రయించుకుని ఉన్న మేజోళ్ళు అందరినీ ఆకర్షించాయి, ప్యూన్ సుబ్బయ్యతో సహా అందరూ తమ పనులు మాని మంత్రముగ్ధులైనట్టు ఉండిపోయారు.

*** *** ***

ఆఫీసులో అడుగు పెడుతూనే తన ఆఫీసులోకే వచ్చానా? వక్కనుండే ఆఫీసులో నన్నా దూరానా? అని అనుమానపడ్డాడు కోమలరావు. ఈ మార్పు తను అనుకున్నది, కావాలనుకున్నదే అయినా, ఇంత త్వరగా, ఒక్కరోజులో వస్తుందనుకోలేదు.

నున్నటి విష్ణుమూర్తి గారి గడ్డం ఆయన ఛాయ ఎంత వసిమో తెలియచెపుతోంది. తళతళలాడుతూ, ఫెళఫెళ లాడుతున్న పంచె కట్టుకుని, తెల్లని ఫుల్‌హాండ్సు షర్టు వేసుకున్న శరభయ్యగారు నిటారుగా నిలబడి నవ్వుమొహంతో ఉంటే ఆయన వయస్సు పదేళ్ళు తగ్గినట్టుంది. మడత నలగని పాంటు, షర్టు వేసుకున్న కేశవరావుని చూస్తే ఎవరైనా అందగాడని ఒప్పుకోకతప్పదు. తన సైజుది, శుభ్రమైన డ్రెస్ వేసుకున్న సురేష్ పర్సనాలిటీ ఇంతటి ఆకర్షణీయమైందని అప్పటివరకూ ఎవరికీ తెలియదు. హెయిర్‌కట్ చేయించుకుని నున్నగా తల దువ్వుకున్న కృష్ణప్రసాద్ మొహం చంద్రబింబం లాగానే ఉంది. ఎప్పుడూ నీట్‌గా ఉండే అశోక్ ఏదో సెంటుకూడా వంటికి పట్టించినట్టున్నాడు. ఆఫీసంతా ఘుమ, ఘుమ లాడిపోతోంది. వళ్ళకున్న గార చాలావరకు వదిలించి, గోళ్ళు తీసి, వంటికీ, బట్టలకీ కార్బన్ మరకలు లేకుండా ఉన్న గోవిందాన్ని గుర్తుపట్టటం కష్టమే మరి. శరభయ్యగారు తప్ప అందరి కాళ్ళకీ షూస్ తళతళ లాడుతున్నాయి.

"థాంక్యూ మిస్ ఏంజెల్" అనుకున్నాడు కోమలరావు తన మనసులో. తన ఆలోచనకి అంగీకరించిన జనరల్ మేనేజర్‌కి కూడ కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.

## చెట్ల నుంచి విద్యుదుత్పత్తి

సాంప్రదాయ ఇంధన వనరులు వరిమితమైనవి కావడంవల్ల ఏనాటికైనా అవి అంతరించి పోక మానవు. పైగా వాటి వినియోగంవల్ల వాతావరణ కాలుష్యం కూడా ఎక్కువగా ఉంటుంది. అందుకని ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగంకోసం తీవ్రంగా కృషి జరుగుతోంది. ఇటువంటి వాటిలో ఇటీవల వెలుగులోకి వచ్చినవి వృక్షాలు. వాతావరణాన్ని మెరగువరచడానికి చెట్లు పెంచడం అవశ్యకమని అందరూ గుర్తించిన విషయమే. చెట్లు నరకకూడదని కూడా అన్ని చోట్లా పెద్దఎత్తు ఉద్యమాలు జరుగుతున్నాయి. ఈ నేవథ్యంలో అటువంటి చెట్లనే నరికి వాటిని విద్యుదుత్పాదన కోసం వినియోగించడం తప్పు కాదా అనే సందేహం కలగక మానదు.

విద్యుద్ దుత్పాదనకోసం చెట్ల తోటలు పెంచి, వాటి నుంచి చెట్లను సేకరించి, ఆ తోటలను నిరంతరం పునరుద్ధరింపచేయవలసి వుంటుంది. మొట్ట మొదట 1978లో డేవిడ్ ఓస్లలి చెట్లను కాల్చి సరాసరి విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చునే భావనకు రూపకల్పన చేసాడు. తరవాత అనేక సంవత్సరాలపాటు ప్రయోగాలు జరిగి ఆయన ఈ సాంకేతిక విధానాన్ని తీర్చిదిద్దాడు. ఈ పద్ధతిలో విద్యుత్ కేంద్రానికి చుట్టూ 40 కి.మి. వ్యాసార్థంలో వున్న తోటల నుంచి చెట్లను సేకరించి, ఎండ బెడతారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక డోమ్ ఆకారపు ఫైబర్ గ్లాస్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తారు. ఇందులో చెట్లను 30 రోజులపాటు ఎండబెడతారు. ఇందుకు కావలసిన వుష్ణం వక్కనే వున్న యంత్రంలో చెట్లను కాల్పుడంవల్ల లభిస్తుంది. చెట్లు ఎండిన తరువాత వాటిని ముక్కలుగా నరుకుతారు. 100 మెగావాట్‌ల వుత్పత్తికి బాయిలర్‌లో వేసే ముక్కల వరిమాణం 8.5 మీ. పొడవు వరకు వుండవచ్చు.

కట్టెలు కాల్చడ మంటే అనహ్యకరమైన పొగ వస్తుందనుకోవచ్చు. కాని ఇప్పుడు అభివృద్ధి చేసిన సాంకేతిక విధానంలో పొగ ఏ మాత్రం రాదు. ఈ విధానంలో కట్టె పూర్తిగా, వరిశుభ్రంగా కాలిపోతుంది. కట్టె కాల్పుడంవల్ల వచ్చే ఉష్ణోగ్రత 2400 °F ను దాటిపోయింది. పెద్ద పెద్ద విద్యు దుత్పాదక కేంద్రాలలో జనించే వుష్ణోగ్రతతో ఇది సమానంలో వుంటుంది.

ఒక 100 మెగావాట్‌ల ప్లాంట్ నడవడానికి ఎంత కట్టె కావాలి? విద్యుచ్ఛక్తి వరిశోధనా సంస్థ వారి ప్రయోగాల ప్రకారం ఒక మెగావాట్ ఉత్పత్తికి సుమారు 1000 ఎకరాలు లేదా 4 చ॥కి. మీ.అడవి కావాలి. అంటే ఎకరానికి 5 టన్నుల ఎండు కట్టె లభిస్తుందని అంచనా. 100 మెగావాట్ల ప్లాంట్‌కి సాలీనా 50 చ॥ కి. మీ లేదా 32,000 ఎకరాల తోట అవసరమవుతుంది. ఒక కొత్త తోట పెరగడానికి సుమారు 7 సంవత్సరాలు వడుతుంది. అంటే 25 మైళ్ళ వ్యాసార్థంలో వున్న భూమిలో 7 శాతంకన్న తక్కువే సరిపోతుంది. ఒక్కొక్క సంవత్సరంలో ఈ 7 శాతంలో ఏడో వంతు మాత్రమే కోస్తారు. కోత అయిన భూమిలో కొత్త తోటలు పెంచవచ్చు. లేదా మిగిలిపోయిన చెట్ల మొండాల నుంచి చెట్లుసజహంగా వాటంతట అవే పెరుగుతాయి.

కట్టెలోగంధకం తక్కువగా వుంటుంది కనుక దాన్ని కాల్చినప్పుడు సల్ఫర్ డయాక్సైడ్ చాలా స్వల్ప ప్రమాణంలో వస్తుంది. కాని బొగ్గు కాల్చినప్పుడు వెలువడే సల్ఫర్ డై యాక్సైడ్ చాలా స్వల్ప ప్రమాణంలో వస్తుంది. కాని బొగ్గు కాల్చినప్పుడు వెలువడే సల్ఫర్ డై యాక్సైడ్‌ను తొలగించడానికి ప్రత్యేకంగా యంత్రాలను వుపయోగించి, అదనపు ఖర్చు భరించవలసి వుంటుంది. ఇక బొగ్గు కాల్చిన దానికన్న కట్టెకాల్చినప్పుడు మిగిలే బూడిద చాలా తక్కువ. సుమారు 1/10 నుంచి 1/20 వంతు వరకు ఉంటుంది.

చెట్లు సరాసరి సూర్యుని నుంచి శక్తిని గ్రహించి, నిలువ చేస్తాయి. వాటి నుంచి మనం ఆ శక్తిని సేకరించడం వర్యావరణ దృష్ట్యా నిరపాయకరమైనదని, ఆర్థికంగా తక్కువ ఖర్చుతో కూడిన పని అని, చెట్లను పెంచడంలో నిరుద్యోగులైన పేద గ్రామీణ ప్రజలకు పని కల్పించవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

-ఆర్.ఎల్.